# ఎదురీత



యోష

ఆదూరం పెరిగిందే కానీ తరగ లేదు. కాని రోజులు గడుస్తున్నకొద్దీ, జానకి మనస్సు విరిగిన పాలలా అయిపోవడం మొదలు పెట్టింది.

అప్పటికే జానక్కి రచయిత్రిగా గొప్ప పేరు వచ్చింది. రాఘవరావుకి కూడా జానకి మొగుడుగానే గుర్తింపు కలిగేటంత.

జానకి పుస్తకాల్లోని ఆలోచనలతో, ఆ వెలుగులతో, రాఘవరావుకు, బొత్తిగా పనిచేయకపోయినా, ఆ పుస్తకాలమీద వచ్చేడబ్బు ఎప్పుడు చేదు కాలేదు. ఆడబ్బుతో తన జన్మ హక్కుల్ని మరింత ఉధృతంగా సాగించుకున్నాడు.

జానక్కి కీర్తికాంక్ష లేదు. ధనాపేక్షలేదు. ఆమె మెదడే ఆమెను తినేస్తుందని, అలా తినేయకుండా ఉండటానికి అక్షరాల రూపంలో తనఆర్తినితీర్చుకుంటూ ఉన్నదనేసంగతి సౌమిత్రి కొక్కడికే బాగాతెల్సు. ఆసంగతి గ్రహించినా ఏమిచేయ లేక నిస్సహాయంగా నిట్టూర్చాడు. యిండియాలో, నాగరికత ఈజీగా విడాకులు తీసుకునేంత స్థాయికి ఎందుకు ఎదగ లేదో అని బుర్రబద్దలుకొట్టుకున్నాడు.

మొగుడనే మొగాడు, మొద్దావతారమే కాకుండా, ఎద్దుకొమ్ముల్తో కుమ్మేసినట్లు రోజూ హింసిస్తుంటే మాటల్తో, చేతల్తో ఏమీ పాలుపోని ...జానకి దినదిన ప్రవర్ధమానమవుతున్న కసీకక్ష...అక్షరాలుగా మారి పుస్తకాల్లో ప్రవహించి యింకా యింకా వేలాది పాఠకాభిమానుల్ని తయారు చేసింద

డాక్టర్ అయిన సౌమిత్రే జానకిని ఆ రకంలోంచి బయట పడేసాడు. లక్షకాకుల్లా లోకులు అరిచారు. జానకి మొగుడ్ని వదలేసిందన్నారు.

రాఘవరావు అలాగే సుఖాల్లో మునిగి మునిగీ సుఖరోగాల పుట్టగా మారి ఒకరాత్రి దీర్ఘనిద్రలో మునిగేడు.

అయినా జానకి బొట్టు చెరుపుకో లేదు, అని మళ్ళీవింతగానే చెప్పుకున్నారు.

కానీ... సౌమిత్రి యిద్దరు పిల్లలతల్లి జానకీ ఆదర్శవివాహం చేసుకున్నారని తెల్సినప్పుడు, ప్రఖ్యాత రచయిత్రి జానకిదేవికి అభినందనలు తెల్పడానికీ ఆ విందులు కుడవడానిక్కి సంబరంగా లొట్టలేసుకుంటూ కావుకావు మంటూ వెళ్ళేరు. *